# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.06-04-2017 గురువారం సాయంత్రం గం.04.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ i/c.,
విజయవాడ, తేది: 01-04-2017. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1 - ది.10-03-2017న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/2 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని లంబాడీపేట మునిసిపల్ డిస్పెన్సరీ నందు డా. వై.రమేష్ (ఆయుర్వేదిక్) కాంట్రాక్టు పద్ధతిపై ప్రభుత్వం వారిచే G.O.Rt.No.832, dt.15-7-2002 గల ఉత్తర్వుల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ యందు నియమించినారు. వారికి నెలకు రూ.6,000/-లు చొప్పున గౌరవ వేతనము చెల్లించుట జరుగుచున్నది. ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Rt.No.96, dt.16-2-2015 నందు డాక్టరు గారి వేతనం రూ.6,000/-ల నుండి రూ.18,000/-లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయబడినవి.

సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం డా. వై.రమేష్ (ఆయుర్వేదిక్) గారికి ది.1-3-2015 నుండి పెంచిన గౌరవ వేతనం నెలకు రూ.6,000/-లు నుండి రూ.18,000/-ల చొప్పున చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారి తీర్మానం నెం.44, తేది: 24-4-2015 నందు ఆమోదించినారు.

కావున, వీరి సేవలు అవసరమై వున్నందున డా. వై.రమేష్ (ఆయుర్వేదిక్) గారి నియామకము ది.1-10-2003 నుండి కాంట్రాక్టు పద్ధతిపై నియమితులైనారు గాన మరియొక సంవత్సరం ది.1-3-2017 నుండి ది.28-2-2018 వరకు నెలకు రూ.18,000/- లు చొప్పున చెల్లించుటకు వారి జీత భత్యములకు అగు వ్యయం 2017-18 సంవత్సరం బడ్జెట్‌లో కాంట్రాక్టు సిబ్బంది వేతనముల క్రింద చూపబడిన ప్రొవిజన్ నుండి చెల్లించుటకు కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F1-104587/2010)

3/3 - విజయవాడ నగరములో ప్రధాన రోడ్లు అయిన మహాత్మాగాంధీ రోడ్డు, ఏలూరు రోడ్డు, కెనాల్ రోడ్డు మరియు జాతీయ రహదారులను పరిశుభ్రముగా ఉంచుటకు (24x7) Litter Free Zone చేయుటకు 56 కిలోమీటర్లు 3 షిఫ్టులలో శుభ్రపరచుటకు ఆధునిక పద్ధతులలో నిర్వహించుటకు టెండర్ పిలిచి అర్హత కలిగిన సంస్థ M/s.BVG India Limited, Pune వారికి 4 నెలలకు అప్పగించుటకు రూ.1,75,00,000/-లు మంజూరు చేయుచూ ది.29-1-2016న తీర్మానం నెం.531 ద్వారా ఆమోదించియున్నారు.

ది.8-1-2016న Litter Free Zone పనిని M/s.BVG India Limited, Pune వారికి అప్పగించగా ది.27-1-2016 నుండి ప్రారంభించినారు. కానీ, వారు పారిశుద్ధ్యం సరిగా నిర్వహించని కారణముగా అనేకసార్లు నోటీసులు జారీ చేయుటమైనది. అయిననూ వారి పని విధానము సరిగా లేనందున ది.21-3-2016న కాంట్రాక్ట్ రద్దు చేయడమైనది.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానం నెం.44/162, తేది: 7-5-2016 ప్రకారం 1) తెలుగు యువజన సంఘం ప్రెసిడెంట్ పి.సత్యవతి 2) బంగారు తల్లి మదర్ థెరిస్సా - ప్రెసిడెంట్ శ్రీమతి టి.రమణమ్మ, 3) మెస్సర్స్ దుర్గాభవాని డ్వాక్వా గ్రూపు - ప్రెసిడెంట్ శ్రీ ఎస్.మల్లేశ్వరరావులతో సదరు Litter Free Zone పనులను నిర్వహించుటకు ది.7-5-2016 నుండి ది.31-8-2016 వరకు Rc.No.A/1130/2014, తేది: 4-8-2014 ప్రకారం ఒక వర్కరునకు రోజుకు రూ.303/-లు చొప్పున చెల్లించు విధముగా స్పష్టె ఆర్డర్ ఇవ్వటం జరిగినది. అటులనే పైన పేర్కొన్న మూడు గ్రూపుల వారి శానిటేషన్ వర్కర్లను లిట్టర్ ఫ్రీ ప్రోగ్రామ్ నిర్వహణకు ఆఫీసుకు స్పష్టె చేసినారు.

ది.1-9-2016 నుండి ది.31-3-2017 వరకు 7 నెలలకు Litter Free Zone వర్కు నిర్వహించుటకు అగు వ్యయము రూ.1,33,56,000/-లు టెండర్లు ఆహ్వానించుటకుగాను ది.25-8-2016న కమీషనరు గారు ఆదేశములు జారీ చేసినారు.

ది.2-9-2016న ఈనాడు మెయిన్ ఎడిషన్ దినపత్రిక నందు ప్రకటన ఇవ్వటం జరిగినది. Litter Free Zone నిమిత్తం 180 మంది వర్కర్లు కావాలని ఒక వర్కరుకు రోజుకు రూ.350/-లు చొప్పున స్పష్టె చేయుటకుగాను ప్రకటన చేయుట జరిగినది.

సదరు ప్రకటన ప్రకారం 24 మంది టెండరుదార్లు పాల్గొని వారు స్పష్టె రేటును నమోదు చేసినారు. సదరు టెండర్లను ది.14-9-2016న తెరచి కంపారిటివ్ స్టేట్‌మెంట్‌ను తయారుచేసి కమీషనరు గారికి సమర్పించుట జరిగినది. సదరు టెండర్లలో నో-లాస్ ---- నో-ప్రాఫిట్ క్రింద (1) వి.సీతారామ్, (2) సిహెచ్.శాంతి స్వరూప్, (3) ఆర్.ప్రసాద్‌లు వారి టెండర్లలో రూ.350/-లు చొప్పున ఒకే ధర కోట్ చేసినారు. ముగ్గురు టెండరుదార్లు ఒకే రేటును కోట్ చేసిన కారణముగా వారికి 2015-16 సంవత్సరమునకు సంబంధించిన టర్నోవర్ వివరములను అడుగుటకు అనుమతి కోరుతూ ది.31-8-2016న కాంట్రాక్ట్ పీరియడ్ పూర్తి అయిన కారణముగా టెండర్లు ఫైనలైజ్ అయ్యేవరకు పాత వారి ద్వారానే ది.1-9-2016 నుండి పని చేయించుటకు అనుమతి కోరడమైనది.

సదరు నోటుపై కమీషనరు గారు ది.5-10-2016న N.F.P. No.109 ద్వారా Pl. discuss అని పేర్కొనినారు.

కమీషనరు గారితో చర్చించిన పిమ్మట G.O.Ms.No.279, dt.31-12-2015ను అమలుపరచుటకుగాను సిటీ టాస్క్ ఫోర్సు కమిటీని ఏర్పాటు చేయుట, ప్రిన్సిపాల్ సెక్రటరీ టు గవర్నమెంట్ వారికి ఫైనాన్షియల్ ఎస్టిమేషన్ లేఖ తయారు చేయుట, టెక్నికల్ శాంక్షన్ కొరకు ఇంజనీర్-ఇన్-చీఫ్ వారికి లేఖ తయారుచేయుట మొదలైన పనులతో ముమ్మరమైన చర్యలు జరుపుట వలన G.O.Ms.No.279 ఒకటి, రెండు నెలలలో పూర్తగుననే కారణముచేత టెండర్లను రద్దుపరచమని మౌఖికముగా చెప్పిన కారణముగా కాంట్రాక్టర్ల EMD లను తిరిగి వారికి ఇవ్వబడినవి.

ప్రస్తుతం టెండర్లు రద్దు చేసిన కారణముచేత మరియు G.O.Ms.No.279 అమలు చేయుటకు ప్రభుత్వం నుండి అనుమతి రాని కారణముగా లిట్టర్ ఫ్రీ జోన్ శానిటేషన్ పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండుటకు తిరిగి టెండర్ల ప్రక్రియ గానీ, లేదా G.O.Ms.No.279 అమలు చేయుటకు గానీ తగు సమయం అవసరమై ఉన్నందున అప్పటివరకు సదరు పాత గ్రూపులను తప్పనిసరి పరిస్థితులలో వేరే మార్గము లేక వారి చేతనే శానిటేషన్ పనులు కొనసాగించబడుచున్నవి.

స్టాండింగ్ కమిటీ వారి తీర్మానం నెం.486, తేది: 10-3-2017 ప్రకారం మెస్సర్స్ దుర్గాభవాని డ్వాక్వా గ్రూప్ శ్రీ ఎస్.మల్లేశ్వరరావును తొలగించి అతని వద్ద పని చేయుచున్న సిబ్బందిని విభజించి బంగారుతల్లి మదర్ థెరిస్సా డ్వాక్వా గ్రూప్ శ్రీమతి టి.రమణమ్మ వద్ద మరియు తెలుగు యువజన సంఘం డ్వాక్వా గ్రూప్ శ్రీమతి పి.సత్యవతి వద్ద పని చేయవలసినదిగాను అలాగే వారికి చెల్లించవలసిన వేతనములు శ్రీమతి పి.సత్యవతి, టి.రమణమ్మ గార్ల ద్వారా చెల్లించవలసినదిగా తీర్మానం చేసియున్నారు.

కనుక, ది.1-12-2016 నుండి ది.28-2-2017 వరకు పాత గ్రూపులైన 1) బంగారు తల్లి మదర్ థెరిస్సా డ్వాక్వా గ్రూప్ శ్రీమతి టి.రమణమ్మ వద్ద 2) తెలుగు యువజన సంఘం డ్వాక్వా గ్రూప్ శ్రీమతి పి.సత్యవతి వారి చేతనే పని చేయించుట జరిగినది. పని చేసిన కాలమునకు, వర్కర్లకు వేతనములు చెల్లించవలసి ఉన్నది. ప్రస్తుతం లిట్టర్ ఫ్రీ జోన్ పనులు నిర్వహించిన 2 గ్రూపుల వారికి ది.1-12-2016 నుండి ది.28-2-2017 వరకు పని చేసిన కాలమునకు అవుట్ సోర్సింగ్ వర్కర్లకు గ్రూపుల ద్వారా వేతనములు చెల్లించవలసి ఉన్నందున, సదరు 2 గ్రూపుల ఖాతాల ద్వారా అవుట్ సోర్సింగ్ వర్కర్లకు వారి బ్యాంకు ఖాతాల నందు నేరుగా జమ చేయుటకు అగు వ్యయము మొత్తము

3 నెలలకు గాను రూ.48,72,824/- లు మంజూరు చేయవలసినదిగా కోరుతూ వ్రాసిన ప్రియాంబులును స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.
(Rc.F2-152020/2015)

4/4 - స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.65/437, ది.25-02-2016 ననుసరించి పట్టణ సమాజాభివృద్ధి విభాగం నందు కాంట్రాక్టు పద్ధతిపై రోజుకు రూ.312.50 పై.ల వేతనముపై పనిచేయుచున్న శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కం-అటెండర్ గారి కాల పరిమితి ది.19-01-2017వ తేదీతో ముగిసియున్నది.

మరియు ప్రొసీడింగ్స్ నెం.ENC/IW/P&M/EE1/DEE-2/AEE/SOR.2016-17 issued by the Engineer-in-Chief(IW), Chairman, BOCE (SOR) ఉత్తర్వుల ప్రకారము లేబర్ ఛార్జీలను ఎలక్ట్రీషియన్ స్కిల్డ్ వారి వేతనము రోజుకు రూ.515/-లకు పెంపుదల చేస్తూ ది.01-06-2016 నుండి అమలులోనికి వచ్చునట్లుగా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో లేబర్ ఛార్జీలను 40% పెంపుదలచేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు.

శ్రీ కె.అనిల్ కుమార్ గారి సర్వీసెస్ 19 సం.ల నుండి ప్రతి 89 రోజుల తదుపరి 1 రోజు నిలుపుదలతో 11 నెలలకు ఒకసారి రెన్యువల్ చేయటం జరుగుచున్నది. వీరు ప్రస్తుతం పట్టణ సమాజాభివృద్ధి విభాగము ద్వారా నిర్వహించు వేడుకలు, ఉత్సవములు, స్వయం సహాయక సంఘములు, మీటింగ్‌లు, ట్రైనింగ్‌లు, గ్రామ సభలు నిర్వహణలందు లైటింగ్ మరియు సౌండ్ సిస్టం ఏర్పాటు చేయుట మరియు వాటి నిర్వహణ, కుట్టు మిషన్ రిపేరు చేయుట, ఇవికాక అవుట్ డోర్ టపా మొదలగు పనులు నిర్వహించుచున్నారు. కావున, వీరి సేవలు యు.సి.డి. సెక్షన్ క్షేత్ర మరియు ఆఫీసు విభాగము నందు అవసరమైయున్నవి.

యు.సి.డి. విభాగము నందు గత 19 సం.ల నుండి సేవలు అందించుచున్నందున మరియు తదుపరి సేవలు అవసరమైనందున మరియు యు.సి.డి. విభాగము నందు కాంట్రాక్టు పద్ధతిపై సర్వీస్ చేయుచున్న 21 మంది కమ్యూనిటీ ఆర్గనైజర్స్, 1 జూనియర్ స్పెషలిస్ట్ మరియు 1 స్పెషలిస్ట్‌ల సర్వీసులను దృష్టిలో ఉంచుకొని అదే పద్ధతిపై శ్రీ కె.అనిల్ కుమార్, ఎలక్ట్రీషియన్-కం-అటెండర్ గారి సర్వీస్‌ను మరియొక 11 నెలల కాలముపాటు అనగా ది.20-01-2017 నుండి ది.19-12-2017 వరకు ప్రతి 89 రోజుల తదుపరి ఒక రోజు నిలుపుదలతో పొడిగించు విషయములో నిర్ణయము తీసుకొను నిమిత్తము మరియు వారి రోజు వారీ వేతనము రూ.312.50 పై.ల నుండి రూ.515.00 లకు పెంపుదల చేయుచూ ది.1-6-2016 నుండి అమలులోనికి వచ్చునట్లు స్థాయీ సంఘము వారి అనుమతి కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.U3-127757/2013)

5/5 - శ్రీ బి.హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వారు ది.09-09-2016న గల అర్జీ నందు తనకు "RTA Para Sagittal Cortical Bleeding Coccyx Fracture" నిమిత్తము ఆంధ్రా హాస్పిటల్స్, గొల్లపూడి, విజయవాడ నందు ది.29-08-2016 నుండి ది.02-09-2016 వరకు వైద్యము చేయించుకున్నందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.73,157/-లను రీయింబర్సుమెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.యన్.టి.ఆర్. వి.ఎస్.టి. / ఇ.హెచ్.ఎస్.2017, తేది: 13-03-2017 నందు శ్రీ బి.హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ గారికి వైద్య ఖర్చుల క్రింద రూ.68,457/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.68,457/-లను (అరవై ఎనిమిది వేల నాలుగు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ బి.హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
[ Rc.C1-146789/2016 E.No-117392 ]

6/6 - శ్రీజె.వి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారు ది.17-09-2016న గల అర్జీ నందు తనకు "Tripple Vessel Disease with LMCA and underwent Coronary Artery Bypass Grafting X3 grafts (OPCAB) Surgery" నిమిత్తము డాక్టర్. రమేష్ హాస్పిటల్స్, విజయవాడ నందు ది.29-07-2016 నుండి ది.06-08-2016 వరకు వైద్యము చేయించుకున్నందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,00,740/-లను రీయింబర్సుమెంట్ చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.యన్.టి.ఆర్. వి.ఎస్.టి. / ఇ.హెచ్.ఎస్.-యం.ఆర్ / డి.యం.ఇ / 32204/MA-A/2017, తేది: 09-03-2017 నందు శ్రీ జె.వి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారి వైద్య ఖర్చుల క్రింద రూ.1,00,740/-లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ యన్.టి.ఆర్. వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,00,740/-లను (ఒక లక్ష ఏడు వందల నలభై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్ ఖర్చు క్రింద శ్రీ జె.వి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
[Rc.C1-142463/2016 E.No-110499]

7/7 - శ్రీ కె.యల్.యన్.శర్మ, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.17-11-2016 నుండి ది.18-11-2016 వరకు చైతన్య కంటి ఆసుపత్రి, విజయవాడ నందు చేరి "Left Eye Cataract Surgery" నిమిత్తము ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపర్చుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చుచేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.10,000/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీతో పాటు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc. No. 1416/MR/G67/16-17, Dt.07-02-2017 నందు శ్రీ కె.యల్.యన్.శర్మ, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, వారికి చెల్లించవలసిన మొత్తము రూ.10,000/- ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్‌విత్ జి.వో.యం.యస్.నెం.74, హెచ్.యం.& F.W(K1) డిపార్టుమెంటు,ది.15.3.2005, జి.వో.యం. యస్.నెం.180, హెచ్.యం.అండ్ యఫ్.డబ్ల్యు. (K1) డిపార్టుమెంటు, ది.11-5-2006, జి.వో.యం. యస్.నెం. 105, హెచ్.యం.& F.W (K1) డిపార్టుమెంటు, ది.9-4-2007 మరియు G.O.Ms. No.397 HM & FW (K1) Dept., Dt:14-11-08 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.10,000/-లను (పదివేల రూపాయిలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్‌గా శ్రీ కె.యల్.యన్.శర్మ, రిటైర్డు సీనియర్ అసిస్టెంటు, నగర పాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
[C11-157163/2016 (ENo-132773/2016)]

8/8 - శ్రీమతి వి.అమరవేణి, ఫ్యామిలీ పెన్షనరు, పి.పి.ఓ. నెం.1500 వారు తన అర్జీ నందు ది.14-7-2016 నుండి ది.24-7-2016 వరకు "Fracture Neck of Femur Lt. Side, Hyponatremia" ట్రీట్‌మెంటు నిమిత్తం ఆంధ్ర హాస్పటల్, విజయవాడ నందు ట్రీట్‌మెంటు చేయించుకున్నట్లు తెలియపరచుచూ, సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.1,14,920/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరిచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్య సేవ ట్రస్ట్ (DME) వారికి పంపగా, వారు వారి యొక్క లేఖ Rc.No.APMR00304.Dr.NTRVST/EHS/2017, తేది: 14-3-2017 నందు శ్రీమతి వి.అమరవేణి, ఫ్యామిలీ పెన్షనరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.75,000/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్స్ రూల్స్ 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) Dept., dt.15-3-2005 ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్య సేవ ట్రస్ట్ వారు స్క్యూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.75,000/- లను (డెబ్బై ఐదు వేల రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీమతి వి.అమరవేణి, ఫ్యామిలీ పెన్షనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ, స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C11-154838/2016 - E.No.129110/2016]

9/9 - విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ మేస్త్రీగా పని చేసిన శ్రీ ఏకుల నాగరాజు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Lever Disease Chronic Kidney Disease Diabetic Mellitus Anemia Treatment" నిమిత్తం Nagarjuna Hospital, Kanuru, Vijayawada నందు ది.22-2-2016 నుండి ది.27-2-2016 వరకు మొత్తము రూ.32,446/- లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి స్క్యూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74 HM&FW (K1) Dept., dt.15-3-2005, G.O.Ms.No.68, HM&FW (K1) Dept., dt.28-3-2011 ప్రకారం రూ.30,551/- లు (ముప్పై వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని వారి లేఖ నెం.Rc.422/MR/G6II/16, dt.2-6-2016 ద్వారా తెలియజేసినారు.

తదుపరి సదరు శానిటరీ మేస్త్రి శ్రీ ఏకుల నాగరాజు ది.27-7-2016న మరణించినారని వారికి సంబంధించిన డెత్ బెనిఫిట్స్ అన్నియు వారి భార్య అయిన శ్రీమతి ఏకుల పద్మ గారు పొందవచ్చునని ఈ కార్యాలయము ప్రొసీడింగ్స్ నెం.Rc.F2-143083/2016, dt.10-1-2017 ద్వారా జారీ చేయటమైనది.

కావున, శ్రీ ఏకుల నాగరాజు, చనిపోయిన శానిటరీ మేస్త్రి, కోడ్ నెం.5091 గారికి అయినటువంటి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30,551/- లు (అక్షరాలా ముప్పై వేల ఐదు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే) వారి భార్య శ్రీమతి ఏకుల పద్మ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F2-121380/2016)

10/10 - విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ మేస్త్రీగా పని చేసిన శ్రీ ఏకుల నాగరాజు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Anasarca - Proteinuria Chronic Kidney Disease Post Infectious Glomerulonephritis, Diabetic Nephropathy Treatment" నిమిత్తం Asian Institute of Gaestrology Hospital, Hyderabad నందు ది.29-2-2016 నుండి ది.7-3-2016 వరకు మొత్తం రూ.21,093/- లు ఖర్చు అయినదనియూ సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారికి స్క్యూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74 HM&FW (K1) Dept., dt.15-3-2005, G.O.Ms.No.180, HM&FW (K1) Dept., dt.11-5-2006, G.O.Ms.No.105 HM&FW (K1) Dept., dt.9-4-2007 మరియు G.O.Ms.No.397 HM&FW (K1) Dept., dt.14-11-2008 ప్రకారం

రూ.20,900/- లు (అక్షరాలా ఇరవై వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని వారి లేఖ నెం.Rc.423/MR/G6II/2016, dt.2-6-2016 ద్వారా తెలియజేసినారు.

తదుపరి సదరు శానిటరీ మేస్త్రి శ్రీ ఏకుల నాగరాజు ది.27-7-2016న మరణించినారని వారికి సంబంధించిన డెత్ బెనిఫిట్స్ అన్నియు వారి భార్య అయిన శ్రీమతి ఏకుల పద్మ గారు పొందవచ్చునని ఈ కార్యాలయము ప్రొసీడింగ్స్ నెం.Rc.F2-143083/2016, dt.10-1-2017 ద్వారా జారీ చేయటమైనది.

కావున, శ్రీ ఏకుల నాగరాజు, చనిపోయిన శానిటరీ మేస్త్రి, కోడ్ నెం.5091 గారికి అయినటువంటి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20,900/- లు (అక్షరాలా ఇరవై వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) వారి భార్య శ్రీమతి ఏకుల పద్మ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-121381/2016)

11/11 - విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ మేస్త్రీగా పని చేసిన శ్రీ ఏకుల నాగరాజు తన అత్యవసర వైద్య ఖర్చులు అనగా "Abdominal Kochs Chronic Kidney Decease" నిమిత్తం Nagarjuna Hospital, Kanuru, Vijayawada నందు ది.25-1-2016 నుండి ది.11-2-2016 వరకు మొత్తము రూ.57,427/-లు ఖర్చు అయినదనియు సదరు మొత్తము రీయింబర్సు చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు బిల్లులను డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారికి స్క్రూటినీ నిమిత్తం పంపగా సదరు బిల్లులను పరిశీలించి ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.74 HM&FW (K1) Dept., dt.15-3-2005, G.O.Ms.No.180 HM&FW (K1) Dept., dt.11-5-2006, G.O.Ms.No.105 HM&FW (K1) Dept., dt.9-4-2007, G.O.Ms.No.397 HM&FW (K1) Dept., dt.14-11-2008 ప్రకారం రూ.50,727/-లు (అక్షరాలా యాభై వేల ఏడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించవచ్చునని వారి లేఖ నెం.Rc.15065(1)/MA-A/16, dt.9-6-2016 ద్వారా తెలియజేసినారు.

తదుపరి సదరు శానిటరీ మేస్త్రి శ్రీ ఏకుల నాగరాజు ది.27-7-2016న మరణించినారని వారికి సంబంధించిన డెత్ బెనిఫిట్స్ అన్నియూ వారి భార్య అయిన శ్రీమతి ఏకుల పద్మ గారు పొందవచ్చునని ఈ కార్యాలయము ప్రొసీడింగ్స్ నెం.Rc.F2-143083/2016, dt.10-1-2017 ద్వారా జారీ చేయడమైనది.

కావున, శ్రీ ఏకుల నాగరాజు, చనిపోయిన శానిటరీ మేస్త్రి, కోడ్ నెం.5091 గారికి అయినటువంటి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50,727/- లు (అక్షరాలా యాభై వేల ఏడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) వారి భార్య శ్రీమతి ఏకుల పద్మ గారికి చెల్లించుటకుగాను స్థాయీ సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F2-121383/2016)

12/12 - ది.15-12-2015న చనిపోయిన శ్రీ బోకినాల యోసేబు, కోడ్ నెం.4450, పి.హెచ్.వర్కరు గారికి జిల్లా ఆడిట్ అధికారి, స్టేట్ ఆడిట్, మచిలీపట్నం వారి లేఖ నెం.Lr.SA.No.1604/P2/2016-17, dt.31-12-2016 ప్రకారం ఈ దిగువ తెలిపిన పింఛను లాభములను సదరు వర్కరు గారి భార్య శ్రీమతి బి.ప్రమీల మరియు కుమార్తె కుమారి సౌజన్య వారికి నిర్ణయించి పంపినారు.

1) పదవీ మరణ పారితోషికము రూ.4,56,362/- రెండు సమాన భాగములుగా, (భార్య శ్రీమతి బి.ప్రమీల మరియు కుమార్తె కుమారి సౌజన్య గార్లకు)

2) కుటుంబ పింఛను నెలకు రూ.16,170/-లు చొప్పున మరణించిన తేది అనగా ది.16-12-2015 నుండి శ్రీమతి బి.ప్రమీలకు 7 సంవత్సరముల తరువాత లేదా ది.14-12-2022 వరకు ఏది ముందైతే అంతవరకు తదుపరి తేది: 15-12-2022 నుండి నెలకు రూ.9,702/-లు చొప్పున పింఛను నిబంధనల మేరకు భార్యకు చెల్లించవలయును.

కావున, సదరు మరణించిన పారితోషికములను చనిపోయిన శ్రీ బోకినాల యోసేబు, కోడ్ నెం.4450, పి.హెచ్.వర్కరు గారి భార్య శ్రీమతి బి.ప్రమీల మరియు కుమార్తె కుమారి సౌజన్య వారికి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F3-149820/2016)

13/13 - విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్యా మొదలగు పద్దుల యొక్క ది.28-11-2016 నుండి ది.28-02-2017 వరకు మరియు ది.01-03-2017 నుండి ది.12-03-2017 తో ముగియు కాలములకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘము వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపర్చడమైనది.
[Rc.E.O.A No.1/96(B2)]

సెక్రటరీ i/c.,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గారికి,
" అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
" అందరు అధికారులకు,
" ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్సు గారికి,
" కమీషనరు గారి టేబులునకు.
" నోటీసు బోర్డునకు.

**ది.06-04-2017 గురువారం సాయంత్రం గం.04.30 ని.లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

14/14 - విజయవాడ నగరపాలక సంస్థలో వెహికల్ డిపో సెక్షన్ నందు వెహికల్స్‌కు పంచర్లు వేయుటకు 10 మంది సభ్యులు గల CMEY గ్రూపు అయిన (శ్రీ సాయి యువజన సంఘం) వారు 12/2007 సం.ము నుండి పనిచేయుచున్నారు. సదరు గ్రూపు వారికి, యితర CMEY గ్రూపుల వారికి జీతముల చెల్లింపులు జరుపుచున్నట్లుగానే వీరికి చెల్లింపు జరుగుచున్నది. కావున, వీరి యొక్క సేవలు అవసరమగుచున్నందున అధికారుల సూచన మేరకు మరియొక సంవత్సరమునకు అనగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వేతనాలు చెల్లించుటకు ఈ క్రింది విధంగా అంచనాలు తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు | నెలకు నిర్ణయించబడిన వేతనం (రూ.లలో) | అంచనా మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | హెల్పర్లు (10) | 10 x 12 నెలలు = 120 పని నెలలు | 11,000.00 | 13,20,000-00 |
| Add: ESI @ 4.75% | | | | 62,700-00 |
| Add: Provident Fund @ 13.36% | | | | 1,76,352-00 |
| Add: Service Tax @ 14.5% | | | | 1,91,400-00 |
| మొత్తము | | | | 17,50,452-00 |
| **(లేక) మొత్తము =** | | | | **17,60,000.00** |

కావున, సదరు పైన పేర్కొనబడిన విధముగా "శ్రీ సాయి యువజన సంఘం" CMEY గ్రూపునకు ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వీరి యొక్క సేవలు వినియోగించుకొనుటకుగాను మరియు జీతములు చెల్లించుటకు తయారు చేసిన అంచనాల విలువ రూ.17,60,000/-లు మంజూరు కొరకు ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.V2-107193 / 2017)
*(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.517, తేది: 10-03-2017 నందు పరిశీలనార్థము వాయిదా వేయగా, స్థాయీ సంఘము వారు రికార్డులు ది.03-04-2017న పరిశీలించినందున, ఈ విషయముపై తదుపరి చర్యల నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది)*

15/15 - విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో, మెకానిక్స్ సెక్షన్ నందు కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుచున్న మెకానిక్స్, హెల్పర్స్ యొక్క కాల పరిమితి ది.31-03-2017వ తేదీన ముగియుచున్నది. కావున, ప్రస్తుతం 120కి పైగా వాహనములు నడచుచున్నవి. అందులో పారిశుద్ధ్య వాహనములు 24 గంటలు నడచుచున్నవి. ఈ వాహనములు ఎక్కువగా చెత్త తరలించుట వలన వాటికి రోజు వారి మరమ్మత్తులు మరియు పంచర్లు ఎక్కువగా జరుగుట వలన మరియు నగర పరిధిలో ఎక్కడైన ఎప్పుడైనా మరమ్మత్తులకు గురి అవ్వడం వలన వాటికి మరమ్మత్తులు చేయుటకు మెకానిక్స్, హెల్పర్సు ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిపై 22 మందిని వినియోగించుట జరుగుచున్నది. కావున, అధికారుల యొక్క ఆదేశముల మేరకు ఈ 22 మంది సిబ్బందిని మరియొక సంవత్సరకాలంపాటు అనగా ది.01-04-2017 నుండి ది.31-03-2018వ తేదీ వరకు వినియోగించుకొనుటకు, వేతనాలు చెల్లించుటకు తయారు చేసిన అంచనాలను ఈ క్రింది విధంగా

పొందుపర్చబడినది:

| క్రమ సంఖ్య | సిబ్బంది | ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు | రోజునకు / నెలకు నిర్ణయించబడిన వేతనం (రూ.లలో) | అంచనా మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|---|
| 1 | మెకానిక్స్ (17) | 17 x 475 రోజులు = 6,205 పని దినములు | 475/- | 29,47,375-00 |
| 2 | హెల్పర్స్ (5) | 5 x 12 నెలలు = 60 పని నెలలు | 11,000/- ఒక నెలకు, ఒక్కొక్కరికి | 6,60,000-00 |
| | | | | 36,07,375.00 |
| Add: ESI @ 4.75% | | | | 1,71,350-00 |
| Add: Provident Fund @ 13.36% | | | | 4,81,945-00 |
| Add: Service Tax @ 14.5% | | | | 5,23,069-00 |
| మొత్తము | | | | 47,83,739-00 |
| **(లేక) మొత్తము =** | | | | **47,85,000.00** |

కావున, పైన పేర్కొనబడిన విధముగా ది.01-04-2017 నుండి ది.31-03-2018 వరకు వెహికల్ డిపో మెకానిక్స్ సెక్షన్ నిర్వహణ కొరకు కాంట్రాక్టు వర్కర్ల వేతనాల అంచనాలను తయారు చేయగా, సుమారుగా రూ.47.85 లక్షల వ్యయం అగును. వారి సర్వీసుల నిర్వహణకు అగు వ్యయం రూ.47.85 లక్షలు మంజూరు చేయుటకు మరియు టెండర్లు పిలుచుటకు స్థాయీ సంఘము వారి ఆమోదం కోరుచూ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V2-107184 / 2017)

*(స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.518, తేది: 10-03-2017 నందు పరిశీలనార్థము వాయిదా వేయగా, స్థాయీ సంఘము వారు రికార్డులు ది.03-04-2017న పరిశీలించినందున, ఈ విషయముపై తదుపరి చర్యల నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది)*

16/16 - విజయవాడ నగరములో గురునానక్ రోడ్డు వెడల్పు చేయుటకు అవసరమైన ఇళ్ళ నిర్మాణాలు తొలగించుటకు ఎస్టిమేషన్ వేయుటకు ప్రతిపాదిత ఇంజనీరింగు శాఖకు పంపగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి డివిజను, విజయవాడ గారు వారి లెటరు Gurunaanak Road/AT02/2016, dt.25-5-2016 గల లెటరు ద్వారా 2 నిర్మాణాలు ఈ క్రింద తెలిపిన వాటిని తొలగించుటకు వాటి నిర్మాణాల విలువను మదింపుచేసి పంపిఉన్నారు.

| *వ. నెం.* | *భవన యజమాని పేరు* | *డోరు నెం.* | *ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు నిర్ణయించిన స్ట్రక్చరల్ కాంపెన్సేషన్ (రూపాయలు)* | *రిమార్కులు* |
|---|---|---|---|---|
| 1 | శ్రీ సిహెచ్.రామచంద్రరావు | 59ఎ-3-3/2బి | 14,09,664-00 | |
| 2 | శ్రీ ఎమ్.అచ్చయ్య బాబు | 59ఎ-4-6 | 12,01,008-00 | |
| **మొత్తం రూపాయలు =** | | | **26,10,672-00** | |

పైన తెలిపిన నిర్మాణాలకు చెందిన భవన యజమానులకు నష్ట పరిహారము ఇంజనీరింగు శాఖ వారు వేసిన ఎస్టిమేషన్ ప్రకారం ఆడిట్ విభాగం వారి అభ్యంతరముపై గురునానక్ రోడ్డు వెడల్పు చేయుటకుగాను తొలగించిన నిర్మాణాలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్ & బి డివిజను, విజయవాడ గారు వారి ద్వారా ఎస్టిమేషన్ వేసిన విధంగా మొత్తం 2 భవన యజమానులకు

రూ.26,10,673/-లు నష్ట పరిహారం చెల్లించుటకుగాను నిధులు మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారిని కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.G2-45405/2015)

17/17 - విజయవాడ నగరపాలక సంస్థ, **58వ డివిజన్** నందు **రాధానగర్ కమ్యూనిటీ హాలు, విజయవాడ** ను మూడు సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.15-02-2017వ తేదిన టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.23-02-2017వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరులో టెండరుదారులు ఆఫరు చేసిన లీజు అద్దె వివరములు ఈ క్రింది పట్టికలో చూపడమైనది.

**<u>రాధానగర్ కమ్యూనిటీ హాలు, విజయవాడ:</u>**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | బి.వంశీకృష్ణ | 2,69,286 | 2,73,000 | **<u>2,81,000</u>** | 67,322 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | జె.సతీష్ రెడ్డి | 2,69,286 | 2,72,000 | 2,75,000 | 67,322 | |

పై తెలిపిన పట్టిక ప్రకారము, **రాధానగర్ కమ్యూనిటీ హాలునకు** రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో శ్రీ బి.వంశీకృష్ణ గారు సీల్డు టెండరు నందు **రూ.2,81,000/-** కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.1,40,500/-లను రెండు డిమాండ్ డ్రాఫ్టులు మరియు VMC చలానా ద్వారా చెల్లించినారు. ఇంకనూ చెల్లించవలసిన రూ.1,40,500/- లు చెల్లించిన తదుపరి శ్రీ బి.వంశీకృష్ణ గారికి ఒక సంవత్సరమునకు అద్దె **రూ.2,81,000/-**లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారం సర్వీసు ట్యాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది
(Rc.N4-151429/2015 - E.No.25913)

18/18 - విజయవాడ నగరపాలక సంస్థ, **56వ డివిజన్** నందు **వాంబేకాలనీ H బ్లాక్ కమ్యూనిటీ హాలును** మూడు సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.15-02-2017వ తేదిన టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.23-02-2017వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరులో టెండరుదారులు ఆఫరు చేసిన లీజు అద్దె వివరములు ఈ క్రింది పట్టికలో చూపడమైనది.

**వాంబేకాలనీ H బ్లాక్ కమ్యూనిటీ హాలు, విజయవాడ:**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ ) | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | బి.వంశీకృష్ణ | 2,69,286 | 2,76,000 | **2,80,000** | 67,322 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | జె.సతీష్ రెడ్డి | 2,69,286 | 2,75,000 | 2,75,000 | 67,322 | ---- |

పై తెలిపిన పట్టిక ప్రకారము, **వాంబేకాలనీ H బ్లాక్ కమ్యూనిటీ హాలునకు** రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో శ్రీ బి.వంశీకృష్ణ గారు సీల్డు టెండరు నందు **రూ.2,80,000/-లు** కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండర్ నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.1,40,000/-లను డిమాండ్ డ్రాఫ్ట్‌లు మరియు VMC చలానా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు. ఇంకనూ చెల్లించవలసిన లీజు అద్దె రూ.1,40,000/-లు చెల్లించిన తదుపరి, శ్రీ బి.వంశీకృష్ణ గారికి వాంబేకాలనీ H బ్లాక్ కమ్యూనిటీ హాలును ఒక సంవత్సరమునకు అద్దె **రూ.2,80,000/-లు** మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీసు ట్యాక్సుతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది
(Rc.N4-124426/2016)

19/19 - విజయవాడ నగరపాలక సంస్థలోని **అజిత్‌సింగ్‌నగర్ 54వ డివిజన్ నందు గల గుజ్జల సరళాదేవి కళ్యాణమండపమును** మూడు సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకుగాను టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుటకు టెండర్లను ఆహ్వానించుచూ ది.15-02-2017న ఆంధ్రజ్యోతి దినపత్రిక సిటిఎడిషన్‌లో టెండరు నోటీసును ప్రచురించడమైనది. సదరు పత్రికా ప్రకటన ప్రకారము ది.23-02-2017న నగరపాలక సంస్థ సర్కిల్-2 కార్యాలయము నందలి ఎస్టేట్ సెక్షను నందు గుజ్జల సరళాదేవి కళ్యాణమండపమునకు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించుట జరిగినది.

గుజ్జల సరళాదేవి కళ్యాణమండపమునకు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించబడిన వాటి వివరములు ఈ క్రింది తెలియచేయబడిన పట్టిక నందు వివరించటమైనది.

| వరుస నెం. | విస్తీర్ణము నేల, మొదటి అంతస్తు చ.అ. లలో | టెండరుదారుని పేరు | ఆఫీసు వారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ రూ. | సీల్డు టెండరులో ఆఫరు చేసిన అప్‌సెట్ వాల్యూ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫరు చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 10,499 | బొలిశెట్టి వంశీ కృష్ణ | 6,11,042 | 6,15,000 | **6,20,000** | 1,52,761 | హెచ్చు పాటదారుడు |
| 2 | 10,499 | కొప్పిశెట్టి క్రాంతి కుమార్ | 6,11,042 | 6,13,000 | 6,19,000 | 1,52,761 | -- |

పై పట్టిక నందు తెలియజేయబడిన ప్రకారము, గుజ్జల సరళాదేవి కళ్యాణమండపమునకు నిర్వహించబడిన టెండరు కం బహిరంగ వేలము నందు ఇద్దరు టెండరులు దాఖలు చేసినారు, వారిరువురు బహిరంగ వేలములో పాల్గొనినారు.

సదరు టెండరులో శ్రీ బొలిశెట్టి వంశీ కృష్ణ బహిరంగ వేలము నందు రూ.6,20,000/-లు ఆఫరుచేసి యున్నందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది. మరియు టెండరు షరతుల ప్రకారము బహిరంగ వేలము తదుపరి, EMD తో కలిపి 50% అనగా రూ.3,10,000/- లను డిమాండ్ డ్రాఫ్ట్ లు మరియు VMC చలానా ద్వారా చెల్లించినారు. సదరు టెండరుదారుడు ఇంకనూ చెల్లించవలసిన బ్యాలెన్సు అద్దె రూ.3,10,000/-లు చెల్లించిన తదుపరి లీజుకు కేటాయించుటకు అనుమతి కోరటమైనది.

కావున, సదరు కళ్యాణమండపమును సంవత్సరమునకు అద్దె రూ.6,20,000/-లు మరియు అమలులో గల రేట్ల ప్రకారము సర్వీస్ టాక్సు (15%) తో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరములకుగాను లీజుకు కేటాయించవచ్చును.

గుజ్జల సరళాదేవి కళ్యాణమండపమునకు సంవత్సరపు అద్దె రూ.6,20,000/-లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారము సర్వీస్‌టాక్సుతో కలిపి ప్రతి సంవత్సరము ముందుగా చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు శ్రీ బొలిశెట్టి వంశీ కృష్ణ గారికి లీజుకు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N4-126874/2011) (E.No.39588)

20/20 - విజయవాడ నగరపాలక సంస్థ, **58వ డివిజన్** నందు **NSC బోస్ నగర్ కమ్యూనిటీ హాలు, విజయవాడను** మూడు సంవత్సరముల కాలముపాటు లీజుకిచ్చుటకుగాను ది.15-02-2017వ తేదిన టెండర్-కం-బహిరంగ వేలము నోటీసును ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు ప్రచురించడమైనది. సదరు టెండర్-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.23-02-2017వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కం బహిరంగ వేలము నిర్వహించడమైనది. సదరు టెండరులో టెండరుదారులు ఆఫరు చేసిన లీజు అద్దె వివరములు ఈ క్రింది పట్టికలో చూపడమైనది.

**NSC బోస్ నగర్ కమ్యూనిటీ హాలు, విజయవాడ:**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన సంవత్సరపు అద్దె రూ. | బహిరంగ వేలము నందు టెండరుదారుడు ఆఫరు చేసిన మొత్తము రూ. | సీల్డు టెండరు నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | బి.వంశీకృష్ణ | 1,71,200 | 1,74,000 | **1,81,000** | 42,800 | హెచ్చు టెండరుదారుడు |
| 2 | కె.క్రాంతి కుమార్ | 1,71,200 | 1,73,000 | 1,80,000 | 42,800 | |

పై తెలిపిన పట్టిక ప్రకారము, **NSC బోస్ నగర్ కమ్యూనిటీ హాలునకు** రెండు టెండర్లు దాఖలు అయినవి. సదరు టెండరులో శ్రీ బి.వంశీకృష్ణ గారు సీల్డు టెండరు నందు **రూ.1,81,000/-లు** కోట్ (Quote) చేసినందున, హెచ్చు టెండరుదారునిగా గుర్తించటమైనది మరియు టెండరు నిబంధనల ప్రకారము, ఆఫరు చేసిన మొత్తములో 50% అనగా రూ.90,500/-లను రెండు డిమాండ్ డ్రాఫ్ట్ ల మరియు VMC చలానా ద్వారా నగరపాలక సంస్థకు చెల్లించినారు.

కావున, శ్రీ బి.వంశీకృష్ణ గారికి ఒక సంవత్సరమునకు అద్దె **రూ.1,81,000/-**లు మరియు అమలులో ఉన్న రేట్ల ప్రకారం సర్వీసు ట్యాక్సుతో కలిపి చెల్లించు పద్దతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు ఇచ్చు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-151287/2015 - E.No.25913)

21/21 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రిపీటర్ స్టేషన్ నందు వైర్ లెస్ కమ్యూనికేషన్ సిస్టమ్ నిర్వహణ, తుమ్మలపల్లి కళాక్షేత్రము నందు సౌండ్ సిస్టమ్ & ఎలక్ట్రికల్ నిర్వహణ, జనరేటర్ నిర్వహణ నిమిత్తము గతము నుండి 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-3-2017తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు అనగా ఒక సంవత్సర కాలమునకు వేతనములు ఈ క్రింది విధముగా చెల్లించుటకు అంచనాలు రూపొందించడమైనది.

| *క్రమ సంఖ్య* | *సిబ్బంది* | *పీరియడ్ మరియు రోజులు* | *దినమునకు నిర్ణయించబడిన వేతనం* | *మొత్తం* |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు = 3285 రోజులు (9 x 365 = 3285) | 515 (3285 x 515) | 1691775-00 |
| | | | EPF Share - 13.36% | 226021-14 |
| | | | ESI Share - 4.75% | 80359-31 |
| | | | సర్వీస్ టాక్స్ - 15% | 253766-25 |
| | | | ప్రొవిజన్ | 78-30 |
| | | | **మొత్తం =** | **రూ.22,52,000-00** |
| (అక్షరాలా ఇరవై రెండు లక్షల యాభై రెండు వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు 9 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్లకు వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.22,52,000/- లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2017-18 నందు పొందుపరచుట జరిగినది. కావున, పైన తెలియపరచిన కాంట్రాక్ట్ సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు, స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.

(Rc.E3-109018/2017)

22/22 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్కూల్స్, పార్కులు, మునిసిపల్ కాంప్లెక్సులు, మునిసిపల్ ఆఫీసు బిల్డింగ్స్, హెల్త్ సెంటర్స్, స్టేడియమ్‌లు, జక్కంపూడి హౌసింగ్ కాలనీ మొదలగు వాటి యందు ఎలక్ట్రికల్ నిర్వహణ కొరకు మరియు వీధి దీపముల నిర్వహణ పని తీరును పరిశీలించుటకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్‌ను అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుట జరుగుచున్నది. ప్రస్తుతం టెండర్ కాల పరిమితి ది.31-3-2017తో ముగియుచున్నది. వీరిని కొనసాగించుటకు ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు అనగా ఒక సంవత్సరం కాలమునకు వేతనములు ఈ క్రింది విధముగా

చెల్లించుటకు అంచనాలు రూపొందించడమైనది.

| క్రమ సంఖ్య | సిబ్బంది | పీరియడ్ మరియు రోజులు | దినమునకు నిర్ణయించబడిన వేతనం | మొత్తం |
|---|---|---|---|---|
| 1 | కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్స్ | ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు = 5840 రోజులు (16 x 365 = 5840) | 515 (5840 x 515)<br>EPF Share - 13.36%<br>ESI Share - 4.75%<br>సర్వీస్ టాక్స్ - 15%<br>ప్రొవిజన్<br>**మొత్తం =** | 3007600-00<br>401815-36<br>142861-00<br>451140-00<br>1583-64<br>**రూ.40,05,000-00** |
| (అక్షరాలా నలభై లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే) | | | | |

కావున, పైన పేర్కొనబడిన విధంగా ది.1-4-2017 నుండి ది.31-3-2018 వరకు 16 మంది కాంట్రాక్టు స్కిల్డ్ ఎలక్ట్రీషియన్ల వేతనాల కొరకు అంచనాలు తయారు చేయగా షుమారు రూ.40,05,000/- లు వ్యయం అగును. ఈ మొత్తమును నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ 2017-18 నందు పొందుపరచుట జరిగినది. కావున, పైన తెలియపరచిన కాంట్రాక్టు సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానంలో టెండర్లు పిలిచి వినియోగించుటకు, స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ముందుంచడమైనది.
(Rc.E3-109019/2017)

23/23 - గౌరవనీయులు శ్రీ జలీల్ ఖాన్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, 25వ డివిజన్‌లోని పోతిన గణపతిరావు పార్కులోని కమ్యూనిటీ హాలు యొక్క మిగిలిన భాగానికి RCC రూఫ్ శ్లాబ్ వేయుట మరియు హాలును వెడల్పు చేయించవలసినదిగా ప్రతిపాదించినారు.

కావున, ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు "25వ డివిజన్‌లోని పోతిన గణపతిరావు పార్కులోని కమ్యూనిటీ హాలు యొక్క మిగిలిన భాగానికి RCC రూఫ్ శ్లాబ్ వేయుట" మరియు హాలును వెడల్పు చేయుట మొదలగు పనులకు 2016-17 SSR మరియు లోకల్ మార్కెట్ రేట్ల ప్రకారం రూ.40,00,000/- లకు అంచనాలు తయారు చేయటమైనది.

సదరు ఖర్చును పశ్చిమ నియోజకవర్గము అభివృద్ధి కొరకు రాష్ట్ర సాధారణ బడ్జెట్ నుండి స్టేట్ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్ ద్వారా (Roc.No.11464/2016/B3, dt.8-2-2017) మంజూరు చేయబడిన రూ.5.00 కోట్ల నిధుల నుండి రూ.40.00 లక్షలు ఖర్చు పెట్టుటకుగాను పాలనాపరమైన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచటమైనది.
(Rc.E6-108032/2017)

24/24 - గౌరవనీయులు శ్రీ జలీల్‌ఖాన్, పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులు చేయవలయునని కోరియున్నారు.

సదరు అభివృద్ధి పనులలో ఒకటి 30వ డివిజను నందు తమ్మిన కృష్ణా వీధి 39/82 నుండి కె.టి.రోడ్డు వరకు CC రోడ్డు వేయుటకు ప్రతిపాదించినారు.

ఉన్నతాధికారుల ఆదేశములు మేరకు పైన పేర్కొన్న వర్కు 2016-17 SSR రేట్ల ప్రకారం రూ.30.00 లక్షలకు అంచనాలను తయారు చేయటమైనది మరియు ఇందుకు సంబంధించిన ఖర్చు స్టేట్ ఫైనాన్సు కమిషన్ గ్రాంట్ ద్వారా (Roc.No.11464/2016/B3, dt.8-2-2017) మంజూరు చేయబడిన రూ.5.00 కోట్ల నిధుల నుండి రూ.30.00 లక్షలు ఖర్చు పెట్టుటకుగాను పాలనాపరమైన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచటమైనది.
(Rc.E6-109390/2017)

25/25 - కృష్ణా పుష్కరముల సందర్భముగా కాలువలు గట్టుల సుందరీకరణ చేయుట జరిగినది. అందులో భాగముగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ బ్రిడ్జి వరకు గల ఏలూరు కాలువ కుడి వైపు ఒడ్డున గ్రీనరీ ఏర్పాటు చేయబడినది. పాదచారులు, రిక్షాలు నడుపు వారి వలన సదరు గ్రీనరీ పాడైపోవుచున్నది. కావున, అభివృద్ధి చేయబడిన గ్రీనరీని సంరక్షించుటకుగాను సదరు గ్రీనరీకి రక్షణగా M.S. గ్రిల్‌ను ఏర్పాటు చేసి, సదరు గ్రీన్స్‌ను కూడా తీగ జాతి మొక్కలతో అభివృద్ధి చేయుటకుగాను అంచనాలు రూపొందించబడినవి.

2015-16 సంవత్సరపు SOR ప్రకారం రూ.49.90 లక్షలకు అంచనాలు తయారు చేయబడినవి.

కావున, తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల బ్రిడ్జి నుండి రైల్వే స్టేషన్ బ్రిడ్జి వరకు గల ఏలూరు కాలువ కుడి వైపు ఒడ్డున ఏర్పాటు చేయబడిన గ్రీనరీని సంరక్షించుటకుగాను M.S. గ్రిల్స్‌ను కాంపౌండ్‌గా ఏర్పాటు చేయుటకు రూ.49.90 లక్షలను మంజూరు చేయవలసినదిగా స్థాయీ సంఘం వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.H1-101933/2017)

26/26 - ది.9-11-2016న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారు జక్కంపూడి JnNURM కాలనీలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రజలను ఉద్దేశించి చేసిన హామీలలో భాగంగా జక్కంపూడి కాలనీ JnNURM కాలనీ నందు నివాసం ఉంటూ రోజువారీ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళి వచ్చే వారికి 50% రాయితీతో కూడిన బస్‌పాసులు ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చియున్నారు. అట్టి బస్ పాసులకు ఇచ్చే 50% రాయితీని నగరపాలక సంస్థ వారిని చెల్లించవలసినదిగా ఆదేశించియున్నారు. అందుపై ది.27-11-2016న అర్హులైన వారి యొద్ద నుండి రాయితీతో కూడిన బస్ పాస్ పొందుటకు అంగీకారములను స్వీకరించగా 80 మంది వారి యొక్క అర్జీలను పి.ఎమ్.సి వారికి అందచేసియున్నారు. ఆపై APSRTC వారిని కూడా ది.5-3-2017 నాటికి 163 మందికి బస్ పాసులు కోరియున్నారని వారి ది.6-3-2017న గల లేఖ ద్వారా తెలియచేసియున్నారు. వెరసి 243 మంది బస్ పాస్ అవసరమని తెలియచేసియున్నారు. ఈ సంఖ్య భవిష్యత్తులో పెరగవచ్చు. ది.7-12-2016న గల APSRTC వారి లేఖలో జనరల్ బస్ టికెట్ (GBT) ఇచ్చుటకు ఒక్కంటికి రూ.500/- లు అని, గౌరవ ముఖ్యమంత్రి గారి హామీ ననుసరించి పాస్ ఒక్కంటికి రూ.250/-లు VMC వారు చెల్లించవలెనని తెలియచేసియున్నారు.

అందువలన ఇప్పటివరకు వచ్చిన 243 బస్‌పాస్ అభ్యర్థులకు పాస్ ఒక్కంటికి నెలకు రూ.250/- లు చొప్పున నెలకు రూ.60,750/-లు అనగా ఒక సంవత్సరమునకు రూ.7,29,000/- లను మంజూరు చేయుటకును మరియు బస్‌పాస్ అభ్యర్థులకు తల ఒక్కంటికి, నెలకు రూ.250/- లు APSRTC వారికి చెల్లించుటకు స్థాయీ సంఘం వారిని కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.U6-110289/2017)

27/27 - శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటు వారు ది.25-1-2017న గల అర్జీ నందు తనకు "Mild Concentric LVH, Trivial MR, AV Sclerosis with Trivial AR, Normal LV Function, CAD/Double Vessel Disease" నిమిత్తము రాయల్ హాస్పటల్స్, విజయవాడ నందు ది.23-9-2016 నుండి ది.3-11-2016 వరకు వైద్యము చేయించుకున్నందున వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.15,038/- లను రీయింబర్సుమెంటు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు వారి యొక్క లేఖ నెం.261/MR/G7/16-17, dt.22-3-2017 నందు శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటు వారి వైద్య ఖర్చుల క్రింద రూ.14,588/- లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్ 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంటు, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.14,588/- లను (పద్నాలుగు వేల ఐదు వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ కె.శ్రీనివాసరావు, టెక్నికల్ అసిస్టెంటుకు చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C4-104776/2017)

28/28 - శ్రీ బి.రాముడు, రోడ్ గ్యాంగ్ మజ్దూర్ వారు ది.17-9-2016న గల అర్జీ నందు తన భార్య అయిన శ్రీమతి బి.రాణికి "CA. Tongue" నిమిత్తము ఎన్.ఆర్.ఐ మెడికల్ కాలేజి మరియు జనరల్ హాస్పటల్, గుంటూరు నందు ది.28-3-2016 నుండి ది.12-5-2016 వరకు వైద్యము చేయించినందున, వైద్యము నిమిత్తము ఖర్చు చేసిన మొత్తము రూ.1,73,474/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధించిన బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము పంపగా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్ వారు వారి యొక్క లేఖ నెం.APMR00608, NTRVST/EHS/2017, dt.21-3-2017 నందు శ్రీమతి బి.రాణికి వైద్య ఖర్చుల క్రింద రూ.1,70,000/- లు చెల్లించవచ్చునని ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్స్, 1972 ననుసరించి సిఫార్సు చేసినారు.

కావున, డాక్టర్ ఎన్.టి.ఆర్ వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ తదుపరి తెలియజేసిన మొత్తము రూ.1,70,000/- లను (ఒక లక్షా డెబ్బై వేల రూపాయలు మాత్రమే) మెడికల్ రీయింబర్సుమెంటు ఖర్చు క్రింద శ్రీ బి.రాముడు, రోడ్ గ్యాంగ్ మజ్దూర్ గారికి చెల్లించుటకుగాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C4-144044/2016)

29/29 - శ్రీ పి.వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్, నగరపాలక సంస్థ వారు తన అర్జీ నందు వారు ది.30-01-2016 నుండి ది.16-03-2016 వరకు "CKD IV Server Azotomia with HTN" ట్రీట్మెంటు నిమిత్తము అరుణ్ కిడ్నీ సెంటర్, విజయవాడ నందు అవుట్ పేషెంటుగా ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపరచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.27,660/-లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము ది సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc. No. 575/MR/G6II/15, Dt.29-06-2016 నందు శ్రీ పి.వెంకటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.26,460/-లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్విత్ జి.వో.యం.యస్.నెం.74, HM&FW (K1) డిపార్టుమెంటు, ది.15.3.2005ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కావున, సూపరింటెండెంట్, గవర్నమెంటు జనరల్ హాస్పటల్, విజయవాడ వారు స్క్రూటినీ ద్వారా సిఫారసు చేసిన మొత్తము రూ.26,460/-లను (ఇరవై ఆరు వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంట్గా శ్రీ పి.వెంకటేశ్వర రావు, వర్క్ ఇన్స్పెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C5-122172/2016)

30/30 - శ్రీ ఎమ్.ప్రకాష్‌రావు, రిటైర్డ్ బిల్ కలెక్టర్ (PPO No.3008) వారు తన అర్జీ నందు వారి భార్య శ్రీమతి ఎమ్.రాజ్యలక్ష్మి ది.25-8-2016 నుండి ది.26-8-2016 వరకు "Chronic Venous ineffciency Bil LL with Oedema and hyper-Pegmentation LT Ry with Bleeding Variousities Lt.LL" ట్రీట్మెంటు నిమిత్తము పీపుల్స్ క్లినిక్, విజయవాడ నందు ట్రీట్మెంటు చేయించుకున్నట్లు తెలియపరుచుచూ సదరు వైద్యము నిమిత్తముగా ఖర్చు చేసిన మెడికల్ బిల్లు మొత్తము రూ.67,925/- లను రీయింబర్సు చేయవలసినదిగా కోరుతూ సంబంధిత బిల్లులను జతపరచినారు.

సదరు అర్జీ మరియు బిల్లులను స్క్రూటినీ నిమిత్తము చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టర్ NTR వైద్యసేవ ట్రస్ట్ వారికి పంపగా వారు వారి యొక్క లేఖ Rc.No.APMR00611, Dr.NTRVST/EHS/2017, dt.21-3-2017 నందు శ్రీ ఎమ్.ప్రకాష్‌రావు, రిటైర్డ్ బిల్ కలెక్టర్, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి చెల్లించవలసిన మొత్తము రూ.60,925/- లు ఆంధ్రప్రదేశ్ ఇంటిగ్రేటెడ్ మెడికల్ అటెండెన్సు రూల్సు 1972 రీడ్ విత్ G.O.Ms.No.74, HM&FW (K1) Dept., dt.15-3-2005 ల ననుసరించి చెల్లించవచ్చునని సిఫార్సు చేసినారు.

కనుక, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, డాక్టరు NTR వైద్యసేవ ట్రస్ట్ వారు స్క్రూటినీ ద్వారా సిఫార్సు చేసిన మొత్తము రూ.60,925/- లను (అరవై వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే) మెడికల్ బిల్లు రీయింబర్సుమెంటుగా శ్రీ ఎమ్.ప్రకాష్‌రావు, రిటైర్డ్ బిల్ కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ వారికి చెల్లించుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

[Rc.C11-141234/2016 - E.No.152209/2017]

31/31- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **సర్కిల్-I ఏరియాలోని ఘంటసాల వెంకటేశ్వర రావు కమర్షియల్ కాంప్లెక్సు, భవానీపురం యం.సి. షాపింగ్ కాంప్లెక్సు, రాజీవ్‌గాంధీ యం.సి.వి. హోల్‌సేల్ వెజిటబుల్ మార్కెట్, కాళేశ్వరరావు యం.సి. జనరల్ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్సు, కాకరపర్తి భావన్నారాయణ కమర్షియల్ కాంప్లెక్సు, గాంధిజీ మినీ క్లాత్ మార్కెట్, రాంగోపాల్ సత్రం స్టాల్స్, హనుమంతరాయ ఫిష్ మార్కెట్, న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్** నందలి ఈ దిగువ తెలిపిన విధముగా షాపుల లీజు కాలములు పూర్తి అయినందున మరియు సదరు షాపుల లీజు కాలములు 25 సంవత్సరముల లోపున ఉన్నవి. (షాపు వారి జాబితా జతపరచడమైనది)

